ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు - జిల్లా **కారాగారం, ఒంగోలు, ప్రకాశం జిల్లా - షేక్ ఖాదర్ మస్తాన్ , ఖైదీ నెంబర్. 6698** – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.1191 **తేదీ:24.12.2021**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. **ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.982, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 03.11.2021.**
2. **ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.1135, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 09.12.2021.**
3. **షేక్ ఖాదర్ మస్తాన్, ఖైదీ నెంబర్. 6698**, జిల్లా **కారాగారం, ఒంగోలు, ప్రకాశం జిల్లా** గారి ధరఖాస్తును **శ్రీ.ఎస్. ప్రసన కుమార్ ,ఎం.ఎల్.ఏ, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా ద్వార, తేదీ.20.12.2021.**

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, జిల్లా **కారాగారం, ఒంగోలు, ప్రకాశం జిల్లా** జైలులో వుంచిన **షేక్ ఖాదర్ మస్తాన్, ఖైదీ నెంబర్.6698,** శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.1135, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:09.12.2021** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **27.12.2021 నుండి 10.01.2022** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా, వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కుమార్ విశ్వజిత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి:-

పర్యవేక్షణాదికారి, జిల్లా కారాగారం, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, యస్.పి.యస్. ఆర్ నెల్లూరు జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం,బాలల సంక్షేమం,సంస్కరణలు, సర్వీసులు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబితోట , దుర్గాపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : షేక్ ఖాదర్ మస్తాన్ , ఖైదీ నెంబర్. 6698

హౌస్ నెంబర్.24/1/89, రొట్టెలావీధి , మూల పేట నెల్లూరు మండలం, యస్.పి.యస్. ఆర్ నెల్లూరు జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి